# INTERNATIONAL INDIAN SCHOOL, DAMMAM

**FIRST TERMINAL EXAMINATION JULY 2017 -18**

**SUBJECT : TELUGU** **DURATION : 3 HOURS**

**CLASS : VIII** **MAX MARKS : 80**

---

**INSTRUCTIONS:**
1) Read the paper thoroughly before answering the question.
2) Re - check the paper before submitting.
3) Write all answers in answer sheet.

A) ఈక్రింది పదములకు వ్యతిరేకపదములువ్రా యుము.( Any 4) 4m

1) కార్యం x 2) స్నేహితుడు x 3) సుగుణం x

4) ప్రధానం x 5) భయం x 6) ఉపాయం x

B) ఈక్రింది పదములకు అర్థములను వ్రాయుము.( Any 4) 4m

1) హాయిగ = 2) తడవు = 3) వాడ =

4) జగడం= 5) కేలు = 6) ఉద్చు =

C) ఈక్రింది పదములకు పర్యావాచపదములు వ్రాయుము.(Any 4) 4m

1) పాలు = 2) తాబేలు = 3) నీరము =

4) గోడ్డుగోదలు= 5) ఆకాశం = 6) జింక =

D) ఈక్రింది పదాలను సొంతవాక్యములలోఉపయోగించుము.(Any 4 ) 4m

1) వీరులు 2) జరుగుబాటు 3) ఉపాయం

4) అనుమానం 5) చటుక్కున 6) విషయంగాలికొదిలి

E) ఈక్రింది పదములకు విగ్రహవాక్యములు వ్రా యుము.(Any 4) 4m

1) రాజభవనము 2) పాతసంగతులు 3) ధర్మపథము

4) వీరుల నెత్తురు 5) మణిపూసలు 6) పెద్దకొడుకు

F) ఈక్రింది పదములను విడదీసి వ్రాయుము. (Any 4) 4m

1) మీరిక్కడ 2) ఒరులేయవి 3) పర్వతమన్న

4) కేలూపుచు5) ఇప్పుడెందుకు 6) ప్రక్కనున్న



P.T.O

**G) ఈ క్రింది ఖాళీలను పూరింపుము.** 3m

1) మన జెండా ________________ నెత్తురు పంట.

2) కొత్త జగం, కొత్త యుగం ________________ నిండా.

3) చిన్న కొడుకు ఏం చేస్తున్నాడు ________________.

4) తండ్రి పోస్టు కార్డు ________________ కొన్నాడు.

5) కాకి, తాబేలు, ఎలుక స్నేహముగా ____________ జీవిస్తున్నాయి.

6) ఒక రోజు జింక ____________ చిక్కింది.

**H) ఈ క్రింది మాటలలో సరళాలతో మొదలైన మాటల్ని గుర్తించండి.** 2 1/2m

గీత , డేగ , తళుకు , దళం , బావి , జలగ , దారి,

బలం , గొప్ప , కార్యము , దానము , కలము , డబ్బు .

**I) ఈ క్రింది వాక్యంలో పరుషాలను గీత గీసి గుర్తించుము.** 2m

కష్టపడి చదివితే ఫలితం తప్పక ఉంటుంది.

**J) ఈ క్రింది ఇచ్చిన మాటలలో అంతస్థాలతో మొదలైన మాటల్ని గుర్తించండి.** 2m

నగలు , యంత్రము , అరక , వరద , లలన , జాలరి , లత రమ ,

సగము , వటము , హలము , లవణము ,షరాయి , అంపము .

**K) ఈ క్రింది మాటల్ని అర్థాలను జతపరచండి.** 2m

| | |
|---|---|
| 1) అవ్యయం | a) కలకత్తా |
| 2) క్రియ | b) ఆమె |
| 3) సర్వనామం | c) ఔనా! |
| 4) నామవాచకం | d) పాడుట |

**L) ఈ క్రింది ఇచ్చిన మాటలలో ఉష్మాలను గుర్తించండి.** 1 1/2m

తేజస్సు , విశ్వాసము , భాషితము , హితము , పుష్యము

**M) ఈక్రింది సామన్య వాక్యాలను కలిపి వ్రాయండి.** 2m

1) గౌతమి బాగా పాడింది. గౌతమి అందరి మన్ననలు పొందింది.

2) అతడు నటుడు. అతడు రచయత.

3) మాధవి బాగా చదివింది. మాధవి ఎక్కువ మార్కులు తెచ్చుకున్నది.

4) వైష్ణవి పుస్తకం చదివింది. వైష్ణవి నిద్రపోయింది.

**N) వర్గాక్షరాలను వ్రాయండి.** 2m

**క** - ______________________

**చ** - ______________________

**ట** - ______________________

**త** - ______________________

**O) ఈక్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యములో సమాధానము వ్రాయుము.** 6m

1) తిక్కన బిరుదములేవి?

2) ఉత్తరం ఎవరు ఎవరికి వ్రాయమన్నారు?

3) సుమతీ శతకం రచయత ఎవరు?

4) కాకి, ఎలుక, తాబేలు స్నేహితులు వాటి నివాసాలేవి?

5) ఆకాశంనిండా స్వాతంత్ర్యపు జెండా దేని గురించి చెబుతున్నది?

6) జారినగుండె పాఠ్యబాగం ఏకథనుండి తీసుకొనబడినది?

**P) ఈ క్రింది అంశం పైన ఐదు వాక్యాలకు మించకుండా వ్యాసం వ్రాయుము.** 4m

**1) కంప్యూటర్**



P.T.O

**Q) ఈ క్రింది గద్యాంశమును చదివి దాని క్రింది ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములను వ్రాయుము.**

పూర్వం సమర్థానందుడనే పండితుడికి గురుకులాశ్రమం ఉండేది. అనేక మంది అక్కడ విద్యనభ్యసించేవారు.ఓసారి సమర్థానందుడు జ్ఞానయజ్ఞం చేయడానికి సంకల్పించాడు. నిర్వహణ బాధ్యతలను శిష్యులందరికీఅప్పగించాడు. అనేక ప్రాంతాలకు చెందిన పండితులను ఆహ్వానించే పనిని చిదానందునికి అప్పగించాడు.చిదానందా! ఒంటరిగా ప్రయాణించకు. తోడుగా ఎవరినైనా వెంటబెట్టుకెళ్లు అని జాగ్రత్తలు చెప్పాడు.సరేనని చిదానందుడు బయలుదేరాడు.కొద్ది దూరంప్రయాణించాక గురువుగారు తోడు తీసుకెళ్లమని చెప్పిన సంగతిగుర్తొచ్చింది.అటూ ఇటూ తోడుకోసం చూశాడు. ఎవరూ కనిపించలేదు. ఒక తేలు కనిపించింది.ఏం చేయాలి ప్రయాణం తప్పదు.ఇదే నాతోడు అనుకుని తన దగ్గరున్న సంచీలోని చెంబులో ఆతేలును వేసుకున్నాడు. అనేకమంది పండితుల దగ్గరికెళ్లి ఆహ్వానం పలికాడు.మళ్లీ కాలినడకన ప్రయాణంమొదలెట్టాడు. తోవలో ఒక అడవి దాటాల్సి వచ్చింది. అరణ్యంలో కొద్ది దూరం నడిచాక చిదానందుడు బాగా అలసిపోయాడు. పైగా ఎండ కూడా మండిపోతోంది. వెంట తెచ్చిన సంచీని, చెంబును పక్కన పెట్టి ప్రయాణ బడలిక తీర్చుకోవడానికిఒక చెట్టు నీడలో విశ్రమించాడు. నిద్ర పట్టింది.ఇంతలో అటుగా పెద్ద పాముఅక్కడకు వచ్చిచేరింది. నిద్రపోతున్నచిదానందున్ని కాటు వేయబోయింది. ఇంతలో చెంబులో జరజరా శబ్దంవినిపించి అందులోకి తల దూర్చింది. తేలుఉండడంతో ఇవాల్టికి ఆహారం దొరికిందనుకుని దాన్ని పట్టుకుంది.పామును విదిలించుకోవాలనే ప్రయత్నంలో తేలు తన కొండితో పాము మెడపై గుచ్చింది. ఆ అలికిడికిచిదానందునికి మెలకువ వచ్చింది. పాముని చూడగానే చిదానందునికి ఒక్కసారిగా దడపుట్టింది. వెంటనే తుర్రున జారుకున్నాడు. గురువు గారి మాట విని తేలును తోడుగాతెచ్చుకోవడం ఎంత మేలు చేసింది.లేదంటే విష సర్పం కాటుకు బలయ్యేవాడిని అంటూ గురుకులానికి సాగిపోయాడు.

**ఈక్రిందిఖాళీలనుపూరింపుము.** 7m

1) పండితుని పేరు __________________.

2) చిదానందుడు తోవలో ________________ దాటాల్సి వచ్చింది.

3) చిదానందుడు ______________ నీడలో విశ్రమించాడు.



P.T.O

**ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను వ్రాయుము.**

1) పండితుడు ఏమి చేయడానికి సంకల్పించాడు?

2) చిదానందుడు తోడు కోసం దేని తీసుకు వెళ్ళాడు?

3) చిదానందుడు తేలును ఎందులో వేసుకున్నాడు?

4) చిదానందుడు నిద్ర పోయిన తరువాత ఏమి జరిగినది?

**R) ఈక్రింది ఖాళీలను పూరించండి.** 2m

1) పనిని తెలిపేమాట ____________

2) పేరుకు బదులుగా వాడేది ______________

3) పేరును తెలిపే పదం __________________

4) లింగ, వచనం, విభక్తులు వల్ల మారనిది ___________________

**S) ఈక్రింది ప్రశ్నలలో ఏవైన నాలుగు ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.(Any 4)** **8m**

1) ప్రజలు గ్రామం వదిలి ఎందుకు వెళ్ళారు?

2) స్నేహబంధము కథలోని జంతువులేవి? వాటి పేర్లను వ్రాయుము?

3) ఆకాశంనిండా స్వాతంత్ర్యపు జెండా రచయత పేరు ఏమిటి?ఆయన పేరు ఏమిటి?

4) విజయం సాధించడానికి మూలం ఏది?

5) మనుషులు ఎక్కడెక్కడ ఉండడం భావ్యం కాదు?

**T) ఈక్రింది ప్రశ్నలలో ఏవైన నాలుగు ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.(Any 4)** **12m**

1) జారిన గుండె పాఠ్యబాగము యొక్క రచయత గురించి వ్రాయండి.

2) కులందాటి , కొత్తకాంతి , భరతావనినిండా అనే వాక్యాలకు భావం ఏమిటి?

3) కథలో ఎవరు ఏసందర్భములో త్యాగము చేశారు?

4) ఇతరులకు బాధ పెట్టెలా మాట్లాడ కూడదు. ఎందుకు ?

5) ఇంట్లో తమ వాళ్ళెవరు లేకుండా ఉంటే ముసలి తల్లిదండ్రుల బాధ ఎలా ఉంటుంది?

6) కథలో ఎవరు ఏసందర్భములో త్యాగం చేశారు?